www.prajapaksham.in

# ప్రజాపక్షం

ప్రతి అక్షరం ప్రజల కోసం

స్తంభాద్రి భద్రాద్రి

గురువారం | 22 | జనవరి | 2026 పేజీలు : 7


## సంపన్న వర్గాలపైనే మోడీ ప్రేమ




-మతోన్మాద వ్యతిరేక శక్తులను కూడగడతాం
-మోడీ పాలనలో సంక్లిష్ట స్థితికి దేశం
-కేరళను కాపాడుకుంటాం
- బలాన్ని పెంచుకుంటాం
-మీడియా సమావేశంలో సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి. రాజా

మెయిన్‌లో..

## సమసమాజ స్వప్నాన్ని నిజం చేసిన లెనిన్



- సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి. రాజా
-లెనిన్‌కు ఘన నివాళి

**ప్రజాపక్షం/ ఖమ్మం :** మార్క్స్ ఎంగిల్స్ కలలు కన్న సమసమాజ స్వప్నాన్ని నిజం చేసిన మహోన్నతుడు విఐ లెనిన్ అని సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి. రాజా తెలిపారు. రష్యా కమ్యూనిస్టు పార్టీ నిర్మాణంలోనూ లెనిన్ నిర్వహించిన పాత్ర అమోఘమని ఆయన తెలిపారు. విఐ లెనిన్ 103వ వర్ధంతి సందర్భంగా సిపిఐ జాతీయ కార్యదర్శి వర్గం ఘనంగా నివాళులర్పించింది. లెనిన్ చిత్ర పటానికి డి. రాజా, అమర్‌జిత్ కౌర్ తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాజా మాట్లాడుతూ మార్క్సిస్టు సిద్ధాంతాన్ని అభివృద్ధి చేసిన లెనిన్ సామ్రాజ్యవాదాన్ని గురించి గొప్పగా విశ్లేషించారన్నారు. పెట్టుబడిదారి సమాజం యొక్క అత్యున్నత దశ సామ్రాజ్యవాదమని

మిగతా 2లో..

## కార్పోరేషన్ ఎన్నికల ప్రచారంలో సిపిఐ

- రామవరంలో విస్తృత ప్రచారం -సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా



**ప్రజాపక్షం/కొత్తగూడెం :** త్వరలో జరగనున్న కొత్తగూడెం మున్సిపల్ కార్పోరేషన్ ఎన్నికల ప్రచారం జోరును సిపిఐ పెంచింది. ఎన్నికలకు పార్టీ నాయకులు, కార్యకర్తలను సంసిద్ధులను చేసేందుకు జరుగుతున్న డివిజన్ల స్థాయి సమావేశాల్లో భాగంగా రామవరం పరిధిలోని ఆరు డివిజన్ల విస్తృత స్థాయి సమావేశం బుధవారం పార్టీ కార్యాలయం వితల్ రావు మెమోరియల్ హాల్లో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యాతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కే సాబీర్ పాషా పాల్గొని మాట్లాడారు. కొత్తగూడెం మున్సిపాలిటీలో అంతర్భాగంగా ఉన్న రామవరం పట్టణంలో సిపిఐకి తిరుగులేదని, అనాదిగా ఇక్కడి ప్రజలు సిపిఐని ఆదరిస్తున్నారని, ప్రజలకు సిపిఐ అందిస్తున్న సేవలే ఇందుకు కారణం అన్నారు. కొత్తగూడెం పట్టణాభివృద్ధి సిపిఐతోనే సాధ్యమని, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడేది తమ పార్టీయే అని స్పష్టం చేశారు. ముఖ్యంగా రామవరం ప్రాంతంలోని డివిజన్లలో పార్టీకి బలమైన పట్టు ఉందని, రాబోయే ఎన్నికల్లో ఆ ఆరు డివిజన్లలో సిపిఐ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా ప్రతీ కార్యకర్త పనిచేయాలని కోరారు. వార్డుల వారీగా ఉన్న సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి ప్రజలతో కలిసి పోరాడాలని సూచించారు. స్థానిక శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు కృషితో కొత్తగూడెం కార్పోరేషన్ పరిధిలో జరిగిన, జరుగుతున్న అభివృద్ధి, నిష్పక్షపాతంగా

మిగతా 2లో..

## విత్తన బిల్లు రైతుల పాలిట మరణ శాసనం




-పెరుగుతున్న వ్యవసాయ దిగుమతులతో సంక్షోభంలోకి సాగు రంగం
-ఏఐకెఎస్ జాతీయ అధ్యక్ష, కార్యదర్శులు రాజు క్షీర్ సాగర్, రావుల వెంకయ్య

**ప్రజాపక్షం/ ఖమ్మం :** కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన విత్తన బిల్లు 2025 రైతుల పాలిట మరణ శాసనమని అఖిల భారత కిసాన్ సభ జాతీయ అధ్యక్ష, కార్యదర్శులు రాజు క్షీర్‌సాగర్, రావుల వెంకయ్యలు తెలిపారు. బిజెపి ప్రభుత్వం రైతాంగ విధానాలను అవలంభిస్తుందని ఈ క్రమంలో వ్యవసాయ రంగాన్ని సైతం కార్పొరేట్ శక్తులు ఆక్రమిస్తున్నాయని వారు తెలిపారు. బుధవారం సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రావుల వెంకయ్య మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం రైతులకు వ్యతిరేకంగా ఉండే విత్తన బిల్లును, విద్యుత్ బిల్లును తీసుకు వచ్చిందని వీటిని ఏఐకెఎస్ తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. అదే సమయంలో ఇండో యుఎస్ వాణిజ్య ఒప్పందాలను సైతం తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. భారతదేశం వ్యవసాయ దిగుమతులను పెంచడంతో వ్యవసాయ రంగంపై తీవ్ర ప్రభావం చూపుతుందని రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని రావుల వెంకయ్య తెలిపారు. గతంలో విదేశీ వ్యవసాయ దిగుమతులు కేవలం రూ. 70వేల కోట్లు ఉంటే ఇప్పుడు రూ. 3లక్షల కోట్లకు పెరిగాయని వెంకయ్య తెలిపారు.

మిగతా 2లో..

# సమసమాజ స్వప్నాన్ని నిజం చేసిన లెనిన్

(మొదటిపేజీ తరువాయి)

లెనిన్ ఉద్బోధించారని రాజా తెలిపారు. లెనిన్ రష్యాలో సైద్ధాంతిక రాజకీయ విషయాలపై దృష్టి సారించారన్నారు. సోషలిస్ట్ సమాజ స్థాపన ద్వారా ఈ ప్రపంచానికి ఒక ఆదర్శవంతమైన, అసమానతలు లేని సమాజాన్ని చూపించారని ఆయన తెలిపారు. పెట్టుబడిదారి సమాజం ప్రస్తుతం ఒక సంక్లిష్ట స్థితిని ఎదుర్కొంటుందని ఈ క్రమంలోనే ప్రపంచ వ్యాప్తంగా కమ్యూనిస్టు శక్తులు పురోగమిస్తున్నాయన్నారు. పలు దేశాలలో ప్రజాస్వామిక పద్ధతుల్లో కమ్యూనిస్టులు అధికారంలోకి రావడం ఇందుకు నిదర్శనమన్నారు. ప్రపంచం ఎదుర్కొంటున్న పలు సమస్యలకు పరిష్కారం మార్క్సిజమేనని ఆయన స్పష్టం చేశారు. మార్క్సిజానికి మించిన ప్రత్యామ్నాయం మరొకటి లేదని రాజా తేల్చి చెప్పారు. ట్రంప్ ప్రపంచ నియంతగా ఉండేందుకు ప్రయత్నిస్తున్నారని రాజా తెలిపారు. అంతర్జాతీయ గుత్తాధిపత్యం కోసం ఆయన ప్రతిన్నిస్తున్నారని ఆయన తెలిపారు. లెనిన్ ఆశయ సాధనకు కృషి చేయడం ఆయన ఆశించిన సమసమాజ నిర్మాణానికి పాటుపడటమే మనం ఆయనకు ఇచ్చే సరైన నివాళి అన్నారు. నివాళులర్పించిన వారిలో సిపిఐ జాతీయ కార్యదర్శులు అమర్‌జిత్ కౌర్, రామకృష్ణ పాండా, గిరీష్‌శర్మ, కె. ప్రకాష్ బాబు, పల్లా వెంకటరెడ్డి, కె. రామకృష్ణ, పల్లవ్‌సేన్‌గుప్తా, జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు తదితరులు పాల్గొన్నారు.

# విత్తన బిల్లు రైతుల పాలిట మరణ శాసనం

(మొదటిపేజీ తరువాయి)

విదేశీ దిగుమతుల కారణంగా వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధర రావడం లేదని ఆయన తెలిపారు. కనీస మద్దతు ధర కోసం పోరాడుతున్నా మోడీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని స్వామినాథన్ చెప్పినట్లుగా సి2ప్లస్ 50 శాతాన్ని అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. దేశంలో రోజుకు 31 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని అయినా ఈ ప్రభుత్వం ఏ మాత్రం పట్టించుకోవడం లేదన్నారు. జాతీయ అధ్యక్షులు రాజు క్షీరసాగర్ మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం కార్మిక, రైతాంగ వ్యతిరేక విధానాలను అవలంభిస్తుందని దీనిని నిరసిస్తూ ఫిబ్రవరి 12న దేశ వ్యాప్త సమ్మెకు పిలుపునివ్వడం జరిగిందని ఆయన తెలిపారు. జనవరి మూడు, నాలుగు తేదీలలో నాగపూర్‌లో జరిగిన జాతీయ సమితి సమావేశాల్లో రైతాంగ సమస్యల పరిష్కారం, వ్యవసాయ రంగ పరిరక్షణకు బహుముఖ ఆందోళనలు చేయాలని నిర్ణయించినట్లు క్షీరసాగర్ తెలిపారు. మోన్సాంటో, బోల్‌గార్డ్ తదితర విత్తన సంస్థలు రైతులను మోసం చేస్తున్నాయని అయినా మోడీ ప్రభుత్వం విత్తన సంస్థలకు మద్దతుగా నిలుస్తుందన్నారు. సిసిఐ, నాఫెడ్ లాంటి సంస్థలను రంగంలోకి దింపి వ్యవసాయ ఉత్పత్తులను కొనుగోలు చేయాలన్నారు. రైతు రుణ విముక్తి చట్టం తీసుకు రావాలని డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. ఆరావళి పర్వతాలను కార్పొరేట్ శక్తులకు అప్పగించడాన్ని నిరసిస్తున్నామన్నారు. ఫిబ్రవరి, మార్చి మాసాల్లో జరిగే రైతాంగ ఉద్యమాలను చేపట్టనున్నామని ఆయన తెలిపారు. నాలుగు లేబర్‌కోడ్స్‌కు వ్యతిరేకంగా జరిగే బంద్‌కు ఏఐకెఎస్ సంపూర్ణ మద్దతునిస్తుందన్నారు. ఈ మీడియా సమావేశంలో రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దొండపాటి రమేష్, కొండపర్తి గోవిందరావు, సీనియర్ నాయకులు అడపా రామకోటయ్య, రైతు సంఘం బాధ్యులు మిడికంటి వెంకటరెడ్డి, కూచిపూడి రవి, తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# పురపాలక ఎన్నికల నిర్వహణకు సంసిద్ధంగా ఉండాలి

**-రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని**
**-మున్సిపల్ ఎన్నికల సన్నద్ధతపై సమీక్షించిన ఎన్నికల సంఘం కమిషనర్**



ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ : పురపాలక ఎన్నికల నిర్వహణకు జిల్లాలో అవసరమైన ఏర్పాట్లు చేసి సంసిద్ధంగా ఉండాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ ఐ. రాణి కుముదిని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల సన్నద్ధతపై రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ జిల్లా కలెక్టర్లతో బుధవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అదనపు కలెక్టర్ డా॥ పి. శ్రీజతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ త్వరలో కమిషన్ విడుదల చేస్తుందని, షెడ్యూల్ రాగానే ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలవుతుందన్నారు. ఎన్నికల నోటిఫికేషన్ జారీ, నామినేషన్ల స్వీకరణ, నామినేషన్ల పరిశీలన, పోలింగ్ నిర్వహణ, కౌంటింగ్‌కు అవసరమైన అన్ని ఏర్పాట్లు ప్రణాళికాబద్ధంగా సిద్ధం చేసుకోవాలన్నారు. ఎన్నికల ప్రచార పరిశీలన, కౌంటింగ్ కేంద్రాలు, పోలింగ్ కేంద్రాల వద్ద సాధ్యమైన మేర డ్రోన్లను వినియోగించాలని సూచించారు. సిబ్బందికి అవసరమైన శిక్షణా కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ జిల్లాలో ఖమ్మం కార్పొరేషన్ మినహా ఐదు మున్సిపాలిటీలు ఏదులాపురం, వైరా, మధిర, కల్లూరు, సత్తుపల్లిలో ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రాల వారీగా ఓటరు జాబితా ప్రచురణ పూర్తి చేశామన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద అందుబాటులో ఉన్న వసతుల వివరాలు టి పోల్‌లో నమోదు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఐదు మున్సిపాలిటీల పరిధిలో 241 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 55 మంది ఆర్‌వోలు, 55 మంది ఏఆర్‌వోలు, 291 మంది పివోలు, 948 మంది ఓపివోలను సిద్ధం చేశామన్నారు. 550 బ్యాలెట్ బాక్స్‌లను సిద్ధం చేసినట్లు తెలిపారు. సెన్సిటివ్, క్రిటికల్ పోలింగ్ కేంద్రాలను గుర్తించినట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద వెబ్‌కాస్టింగ్, సిసి కెమెరాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఐదు పట్టణాలకు సంబంధించి నామినేషన్ల స్వీకరణ కేంద్రాలు గుర్తించామన్నారు. బ్యాలెట్ పత్రాల ముద్రణ కొరకు ప్రింటింగ్ ప్రెస్ గుర్తింపు కూడా పూర్తి చేసినట్లు తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం అధికారులకు కలెక్టర్ మున్సిపల్ ఎన్నికల సంసిద్ధతపై దిశా నిర్దేశం చేశారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారిణి ఎ. పద్మశ్రీ, జిల్లా ఉపాధి కల్పనాధికారి కె. శ్రీరాం, జిల్లా క్రీడలు, యువజన అభివృద్ధి అధికారి సునీల్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్లు శ్రీనివాసరెడ్డి, సంపత్‌కుమార్, నర్సింహా, రామచందర్‌రావు, గురులింగం, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ పరీక్షలు సజావుగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్**




ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం : జిల్లాలో నిర్వహించనున్న ఇంటర్మీడియట్ పరీక్షలు సజావుగా, ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. బుధవారం ఐడిఓసి కార్యాలయంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల రావుతో కలిసి నిర్వహించిన జిల్లా స్థాయి సమావేశంలో పరీక్షల నిర్వహణపై అధికారులతో విస్తృతంగా చర్చించారు. జిల్లా ఇంటర్ ప్రథమ సం. విద్యార్థులకు జనవరి 21,23న ఇంగ్లీష్ ఫైనల్ ప్రాక్టికల్, 23న ఎన్విరానమెంటల్ ఎడ్యుకేషన్, 22న ద్వితీయ సం. విద్యార్థులకు ఎథిక్స్ అండ్ హ్యూమన్ వాల్యూస్ పరీక్షలు నిర్వహిస్తారని చెప్పారు. జనరల్, ఒకేషనల్ కోర్సుల వారికి ప్రాక్టికల్ పరీక్షలు ఫిబ్రవరి 2 నుండి 20 వరకు రెండు సెక్షన్లలో నిర్వహిస్తారని, ప్రథమ సం. థియరీ పరీక్షలు ఫిబ్రవరి 25 నుండి మార్చి 18 వరకు ఉ.9గం. నుండి 12 గం. వరకు ఉంటాయని, జిల్లాలో మొత్తం 37 పరీక్షా కేంద్రాల్లో 18685 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు చెప్పారు. పరీక్షలు సజావుగా సాగేందుకు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇంటర్ విద్యాధికారి వెంకటేశ్వరరావు, జూనియర్ కాలేజీ ప్రిన్సిపల్ సులోచనరాణి, లెక్చరర్లు అరవింద్ బాబు, డిఎంహెచ్‌ఓ డా.ప్రసాద్, పోలీస్, విద్యాశాఖాధికారులు పాల్గొన్నారు.

# కార్పొరేషన్ ఎన్నికల ప్రచారంలో సిపిఐ



(మొదటిపేజీ తరువాయి)

అమలవుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు. రామవరం ప్రాంత ప్రజలకు పొజిషన్ సర్టిఫికెట్లు, మాజీ కార్మికులు, పేదలు నివశిస్తున్న సింగరేణి క్వార్టర్లపై హక్కు కల్పించేందుకు కృషి జరుగుతోందన్నారు. కార్యకర్తలు ఐక్యమత్యంతో శ్రమించి అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని, అప్పుడే మున్సిపల్ కార్పొరేషన్‌లో సామాన్యుల గొంతు వినిపిస్తుందని సాబీర్ పాషా ఉద్ఘాటించారు. ఈ సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు కంచర్ల జమలయ్య, ఎస్‌కె ఫహీమ్, జిల్లా సమితి సభ్యులు భూక్యా శ్రీనివాస్, మునిగడప వెంకటేశ్వర్లు, మునిగడప పద్మ, నాయకులు గోపి కృష్ణ, రంగారావు, గుత్తుల శ్రీనివాస్, తూముల శ్రీను, మండల రాజు, సుధాకర్, ఖయ్యూమ్, సత్యనారాయణాచారి, జలీల్, షాహీన్, విజయలక్ష్మీ పాల్గొన్నారు.

## సైబర్ మోసాలపట్ల జాగ్రత్త వహించండి

**తనికెళ్ల గ్రామీణ బ్యాంక్ శాఖ మేనేజర్**



ప్రజాపక్షం/కొణిజర్ల : సైబర్ మోసాలపై ఖాతాదారులు అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ తనికెళ్ల శాఖ మేనేజర్ రవికుమార్ అన్నారు. మండల పరిధిలోని అమ్మపాలెంలో తెలంగాణ గ్రామీణబ్యాంక్ తనికెళ్ల శాఖ ఆధ్వర్యంలో బుధవారం కస్టమర్లకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా రవికుమార్ మాట్లాడుతు సైబర్ మోసాలపట్ల ఖాతాదారులు ఎలా అప్రమత్తంగా ఉండాలో తెలిపారు. బ్యాంకుద్వారా అమలు చేస్తున్న పథకాలు వంటి వాటిపై కళాజాతా బృందాలు కళాజాతా రూపాల్లో అవగాహన ప్రదర్శనలు ఇచ్చారు. ఖాతాదారుల శ్రేయస్సే లక్ష్యంగా బ్యాంకు కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఖాతాలో డబ్బులు పోయినట్లుగా అనుమానం వస్తే వెంటనే బ్యాంకులోని సిబ్బందిని సంప్రదించాలని పేర్కొన్నారు. తెలంగాణ గ్రామీణ బ్యాంకుద్వారా తక్కువ వడ్డీకే రుణాలు అందిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని స్పష్టం చేశారు. ఈకార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ చవగాని త్రివేణి, బ్యాంకు మిత్రా వైష్ణవి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఎన్‌టిఆర్‌ని అవమానించిన వ్యక్తిపై చర్యలు తీసుకోండి



ప్రజాపక్షం/వైరా: దివంగత మహానేత తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, స్వర్గీయ నందమూరి తారక రామారావు పై తీవ్రమైన దుర్భాషలతో అవమానించిన రంగా ప్రవీణ్‌కుమార్ శెట్టి అనే వ్యక్తిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని వైరా తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుంచి పలువురు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు వైరా ఎస్సై పుప్పాల రామారావుకు వైరా పట్టణ తెలుగుదేశం అధ్యక్షుడు బొల్లేపల్లి శ్రీనివాసరావు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ తెలుగుదేశం నాయకులు మందడపు మధుసూదన్‌రావు, మోత్కూరు వెంకటేశ్వరరావు, సూర్యదేవర వెంకటకృష్ణ, రవి, కిషోర్, మద్దిన్ని రామారావు, గుద్ద నాగేశ్వరరావు, రణధీర్, చింతల శ్రీనివాసరావు, సంక్రాంతి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ



ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ : ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు కాంగ్రెస్ జిల్లా యూత్ నాయకులు తుమ్మల యుగంధర్ పంపిణీ చేశారు. బుధవారం వీడియోస్ కాలనీలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని పుట్టకోట, అల్లీపురం, కొత్తగూడెం ప్రాంతాలకు చెందిన లబ్ధిదారులకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సిఫారసుతో ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ మాజీ అధ్యక్షులు రావూరి సైదబాబు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ముప్పిటికుంట్ల వాసికి జాతీయ పురస్కారం



ప్రజాపక్షం/బోనకల్: మండలంలోని ముప్పిటికుంట్ల వాసి కొమ్ము రవికి ఒకరికొకరు కవితకు జాతీయ స్థాయి పురస్కారం లభించింది. ఖమ్మం జిల్లా అక్షరాలతోవ 8వ వార్షికోత్సవ మహోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ స్థాయి కవితల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో రవికి జాతీయ స్థాయి పురస్కారం దక్కింది. రవికి జాతీయ స్థాయి కవిత పోటీలలో పురస్కారం అందడం పట్ల గ్రామానికి చెందిన ప్రముఖులు, మేధావులు, సిపిఐ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

# అరాచక శక్తుల ఆటలు సాగనివ్వం

**- సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్**
**- వరంగల్‌క్రాస్‌రోడ్డులో ముగ్గుల పోటీల విజేతలకు బహుమతుల అందజేత**







**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ :** సిపిఐ పునాదితో బలంగా నిర్మితమైన ఈ ప్రాంతంలో అరాచ శక్తుల ఆటలు సాగినవ్వమని సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ హెచ్చరించారు. బుధవారం ఏదులాపురంమున్సిపాలిటీప రిధిలోని వరంగల్‌క్రాస్‌రోడ్‌లో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించు కొని, దండి భాస్కర్ మెమోరియల్ ట్రస్ట్, మహిళా సమాఖ్య, ఏఐవైఎఫ్ నిర్వహించిన ముగ్గుల పోటీలలో విజేతలుగా నిలిచిన మహిళలకు సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఇటీవల ఎంబిబిఎస్ సీటు సాధించిన చిట్యాల వెంకన్న కుమార్తె చిట్యాల లక్ష్మికి దండి భాస్కర్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రూ.10వేలను ఫోన్‌పే చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ...అధికారం లేకపోయినప్పటికీ భారతకమ్యూనిస్టు పార్టీ ఎర్రజెండా అండగా అభివృద్ధి, ప్రజా సమస్యలపై నిబద్ధతంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. పట్టణ ప్రాంతంగా అభివృద్ధి చెందుతున్న తరుణంలో మాఫియాలు, అరాచక శక్తులు, రౌడిగ్యాంగ్‌లు అడుగ్గు పెట్టాలని చూసిన వాటిని అడ్డుకున్నామన్నారు. అలా ఇక్కడి ప్రజల ఆస్తులు, మహిళు, యువతులకు రక్షణ కవచంగా ఎర్ర జెండా అండగా ఉందన్నారు. కానీ గత కొంతకాలంగా అరాచకశక్తులు, మాఫియా పెట్రేగిపోతున్నాయన్నారు. భర్త చనిపోయిన మల్లేశ్వరి అనే ఓ మహిళ ఫ్లాట్‌ను దొంగ పత్రాలతో కాజేయలని చూశారన్నారు. ఈ దుర్మార్గాన్ని కమ్యూనిస్టు పార్టీగా సహించమని, ఆ మహిళకు అండగా నిలిచి న్యాయం చేస్తాం అన్నారు. అనంతరం మహిళలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎర్ర బాబు, మిడకంటి చిన్న వెంకట్‌రెడ్డి, మహిళా సంఘం నాయకురాల్లు పోటు కలవతి, ఏపూరి లతాదేవి, ఐఏఎల్ జాతీయ సమితి సభ్యుడు ఓరుగంటి శేషగిరిరావు, సిపిఐ జిల్లా సమితి సభ్యులు చెరుకుపల్లి భాస్కర్, వెంపటి సురేందర్, మామిండ్ల శ్రీనాథ్‌రెడ్డి, మండల సమితి సభ్యులు దండి రంగారావు, పొన్నెకంటి రామకృష్ణ, 28,29,30,31,32 డివిజన్ల సిపిఐ, ఏఐవైఎఫ్ కార్యదర్శులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ ఎన్నికల్లో పోటీకి సిపిఐ సిద్ధం

**సిపిఐ వైరా నియోజకవర్గ ఇంచార్జి యర్రా బాబు**




**ప్రజాపక్షం/వైరా:** వైరా మున్సిపాల్ ఎన్నికల్లో వైరా మున్సిపాలిటీలో బలమున్న వార్డల్లో సిపిఐ పోటీ చేస్తుందని సిపిఐ వైరా నియోజకవర్గ ఇంచార్జి యర్రా బాబు అన్నారు. బుదవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో మాచర్ల నాగభూషనం అధ్యక్షతన జరిగిన మున్సిపాలిటీ కార్యవర్గ కౌన్సిల్ సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ మున్సిపాలిటీ ఎన్నికల్లో కలిసి వచ్చే రాజకీయ పార్టీలతో కలిసి ఎన్నికల్లో పోటీ చేసి సత్తా చాటాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. బలమున్న వార్డుల్లో ఎన్నికల పొత్తులు కుదరని పక్షంలో ఒంటరిగానైనా పోటీ చేయడానికి సిద్ధంగా ఉండాలని సమావేశంలో పాల్గొన్న పలువురు కార్యకర్తలు అభిప్రాయపడ్డారు. ఇప్పటి నుండి ఆయా వార్డుల్లో వార్డు సమావేశాలు నిర్వహించుకొని స్థానిక రిజర్వేషన్ల ప్రకారం పోటీకి అభ్యర్థులను నిర్ణయించుకొని ఎన్నికలకు సమాయత్తం కావాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో సిపిఐ వైరా మండల కార్యదర్శి యామాల గోపాలరావు పాల్గొని మాట్లాడుతూ వైరా పట్టణంలో మున్సిపాలిటీ కార్మికులు ఆటో కార్మికులు ఇతర పేద వర్గాల కోసం కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో వాళ్ల సమస్యల పరిష్కారం కోసం కృషి చేయడం జరిగిందని, భవిష్యత్తులో కూడా కమ్యూనిస్టు పార్టీ ఎప్పుడూ కూడా ప్రజా సమస్యల పరిష్కారం కోసం క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంటుందని తెలిపారు. మున్సిపాలిటీలో సిపిఐ తరపున పోటీ చేసే అభ్యర్థులను ఆదరించి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో వైరా పట్టణ కార్యదర్శి మిట్టపల్లి రాఘవరావు, సహాయ కార్యదర్శి మూట కొండ, దుద్దుపూడి వార్డు కార్యదర్శి అమర్లపూడి అనిల్, ఏఐటియుసి కార్యదర్శి గారపాటి అశోక్, రైతు సంఘం కార్యదరన్శి కొండా రామకృష్ణ, పల్లిపాడు వార్డు కార్యదర్శి పరిటా లవీరయ్య, అమర్లపూడి అఖిల్, గుజ్జర్లపూడి రామయ్య, తంబల్ల భాస్కర్, తెల్లబోయిన వెంకటేశ్వర్లు, షేక్ షరీఫ్, గురుమూర్తి, మోరు శ్రీనివాసరావు, రాయి రవి, చింతపల్లి గోపాలరావు పాల్గొన్నారు.

## వైద్య ఖర్చుల నిమిత్తం రూ. 63,917 మంజూరు

**ప్రజాపక్షం/ రఘునాథపాలెం :** ఉపాధి హామీ పథకంలో పనిచేస్తూ గాయపడిన కూలీకి వైద్య ఖర్చుల నిమిత్తం అయిన రూ. 63,917లను జిల్లా కలెక్టర్ మంజూరు చేశారు. మండల పరిధిలోని కోయచలక గ్రామ పంచాయతీలో ఉపాధి హామీ పథకం క్రింద పనిచేస్తూ ప్రమాదవశాత్తు గడ్డపార తగిలి గాయపడిన ఆకుల గురవయ్య అనే ఉపాధి కూలీకి వైద్య ఖర్చుల నిమిత్తం అయిన రూ. 63,917 కలెక్టర్ మంజూరు చేశారు. మండల అధికారి ఈ ఘటనపై విచారణ జరిపి ఉన్నతాధికారులకు నివేదిక అందించారు. నిధులు మంజూరు చేసిన కలెక్టర్, డిఆర్‌డివో సన్యాసయ్య, ఎంపిడివో అశోక్ కుమార్ కు లబ్ధిదారుడు కృతజ్ఞతలు తెలిపారు.

# అభ్యర్థుల కోసం వేట




**ప్రజాపక్షం/కల్లూరు:** కల్లూరు మున్సిపాలిటీ పరిధిలోని పలు గ్రామాలలో ప్రధాన పార్టీలు అభ్యర్థుల కోసం సర్వేలతో వేట ప్రారంభించారు. గెలుపు గుర్రాలకే టికెట్లు అంటూ ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బిఆర్ స్ పార్టీలు గత రెండు రోజులుగా సర్వేలు ముమ్మరం చేశాయి. ఓటర్ల జాబితా ప్రకారం వార్డుల ప్రకారం రిజర్వేషన్లను ప్రాతిపదికన సర్వేలు ప్రధాన పార్టీలు ముమ్మరం చేశాయి. ఒక్కో పార్టీ ఆరుగురు నుంచి పదిమందిని పేర్లు ఎంపిక చేసి నగదు ప్రజాబలం ఉన్న వారిని ఎంపిక చేసేందుకు ప్రధాన పార్టీలు ప్రత్యేక శ్రద్ధ వహించుతున్నాయి. మున్సిపాలిటీలో 20 వార్డుల్లో ప్రజల మధ్య ప్రజలతో ఉంటూ ప్రజాబలం కలిగిన వారిని ఆర్థిక బలం కలిగిన వారిని ఒక్కో పార్టీ ఆరుగురు నుంచి పదిమందిని ఎంపిక చేసి సర్వే గత కొద్ది రోజులుగా నిర్వహిస్తూ ఈ సర్వేలను ఆధారంగా చేసుకొని అభ్యర్థులను ఎంపిక చేసేందుకు ప్రక్రియ పూర్తి కావచ్చింది. ఆశావహులు ప్రధాన పార్టీ నేతల చుట్టూ ప్రదక్షణలు చేస్తున్నారు. ఎవరికి వారే ప్రధాన అనుచరుల నుంచి పైరవీలు ఆశావహులు చేస్తున్నారు డబ్బు ఉందా? ప్రజాబలం ఉందా? అయితే నీకే టిక్కెట్టు అంటూ ప్రచారం మొదలైంది. గెలుపు గుర్రాలకే బి ఫామ్ అంటూ కాంగ్రెస్ లో ప్రస్తుత ఎమ్మెల్యే, బిఆర్ఎస్ లో మాజీ ఎమ్మెల్యే, ప్రధాన పార్టీల నుంచి ప్రచారాలు ఆయా వర్గాలనుంచి చర్చలు ప్రారంభమయ్యాయి. ఏది ఏమైనప్పటికీ గెలుపు గుర్రాలకే సర్వేలు ఆధారంగా ప్రజాబలం ఆర్థిక బలం ఉన్నవారికి టిక్కెట్లు ఇస్తామని ప్రధాన పార్టీలు నిర్ణయించాయి.

## సంపసాల నాగభూషి మృతి సిపిఐకి తీరని లోటు



**ప్రజాపక్షం/మధిర :** మూడు దశాబ్దాల కమ్యూనిస్టు ఉద్యమాల్లో కామ్రేడ్ సంపసాల నాగభూషి కీలకంగా నిలిచారని, ఆయన అకాల మృతి సిపిఐకి తీరని లోటని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బెజవాడ రవి బాబు, మందడపు రాణి అన్నారు. మధిర మండలంలోని మల్లవరం గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు సంపసాల నాగభూషి(50) బుధవారం అకాల మృతి చెందారు. ఆయన మృతి వార్త తెలుసుకున్న సిపిఐ నాయకత్వం నాగభూషి పార్థివ దేహాన్ని సందర్శించి పార్టీ జెండాను కప్పి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మిక హక్కుల సాధన కోసం పార్టీ సమరశీల పోరాటాలు కొనసాగించే ప్రతి ఉద్యమంలో నాగభూషి ఉన్నారని అన్నారు. కమ్యూనిస్టుగానే బతకాలనే తపన నాగభూషిదని, ఆయన ఏనాడు ఎర్రజెండాను వదిలిపెట్టలేదన్నారు. నివాళులర్పించిన వారిలో సిపిఐ కార్యకర్తలు, నాయకులు తదితరులు ఉన్నారు.

## ఘనంగా ప్రారంభమైన సిఎం కప్ క్రీడలు



**ప్రజాపక్షం/ మధిర :** మండల పరిధిలోని మాటూరు ఉన్నత పాఠశాలలో సిఎం కప్ క్రీడలను బుధవారం ఘనంగా ప్రారంభించారు. గ్రామీణ ప్రాంతంలో ప్రతిభా క్రీడాకారులను గుర్తించే ప్రక్రియలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభమైన సిఎం కప్ క్రీడా పోటీల్లో భాగంగా ఈ పోటీలను ప్రారంభించటం జరిగిందని హెచ్ఎం చెరుపల్లి శ్రీహరి తెలిపారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ రాయబారపు పుల్లారావు ముఖ్యఅతిధిగా హాజరై మాట్లాడుతూ క్రీడల వలన మానసికోల్లాసంతో పాటు చక్కని ఆరోగ్యం మెరుగుపడుతుందని, స్నేహాభావాన్ని పెంపొందిస్తాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సిఎం కప్‌ను నిర్వహించటం అభినందనీయమని అన్నారు. మొదటి రోజు బాలుర, బాలికల జూనియర్స్, సీనియర్స్ విభాగంలో ఖోఖో పోటీలు నిర్వహించగా ప్రథమ బహుమతి జెడ్పిహెచ్ఎస్ మాటూరు, ద్వితీయ బహుమతి జెడ్పిహెచ్ఎస్ మర్లపాడు గెలుపొందాయి. ఈ కార్యక్రమంలో అమ్మఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ కొట్టె వెంకట్రావమ్మ, గ్రామ ఉపసర్పంచ్ పడిగల రమాదేవి, వార్డు సభ్యులు కృష్ణకుమారి, శ్రీను, మోహన్‌రావు, గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## సిఎం కప్ క్రీడలు గ్రామాల్లో ఐక్యతకు మార్గం



**ప్రజాపక్షం/ ఎర్రుపాలెం :** సిఎం కప్ క్రీడలు గ్రామాల్లో ఐక్యతకు మార్గమని మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నర్సింహారావు అన్నారు. బుధవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మామునూరులో సిఎం కప్ క్రీడలు ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిధిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సిఎం కప్ క్రీడలు గ్రామాల్లో ఉత్సవాన్ని కల్పిస్తున్నాయని అన్నారు. యువకులు గ్రామస్థాయి నుంచి ప్రపంచ స్థాయి క్రీడల్లో భాగస్వామ్యం కావాలని తెలంగాణ ప్రభుత్వం సిఎం కప్పు క్రీడలు నిర్వహిస్తున్నారని అన్నారు. మామునూరు క్లస్టర్, మీనవోలు క్లస్టర్, భీమవరం క్లస్టర్, బుచ్చిరెడ్డిపాలెం క్లస్టర్‌లో కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ సురేందర్, ఎంఇఓ మురళీమోహన్‌రావు, తహాశీల్దార్ ఉషాశారద, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి, సర్పంచ్‌లు షేక్.పెద్దబాబుసాహెబ్, తెల్లపరెడ్డి నాగిరెడ్డి, బొగ్గుల శ్రీనివాస్‌రెడ్డి, పాశం అనూష, భీమవరం సర్పంచ్ నాగేశ్వరరావు, మీనవోలు సర్పంచ్ కనకమ్మ, బుచ్చిరెడ్డిపాలెం సర్పంచ్ లాలయ్య, వ్యాయామ ఉపాధ్యాయులు సత్యనారాయణరెడ్డి, నరాల సాంబశివారెడ్డి, ఫాతిమాబేగం సెక్రటరీ నరేంద్రరెడ్డి, లక్ష్మీ ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

## శిక్షణ సబ్ రిజిస్ట్రార్‌ను కలిసిన ఐక్యవేదిక నాయకులు



**ప్రజాపక్షం/వైరా:** వైరా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో నూతనంగా వచ్చిన ట్రైనేజీ సబ్ రిజిస్టార్ మాధవిని ప్రస్తుత సబ్ రిజిస్టార్ కార్తీక్‌ని కలిసి స్వీట్లు ఇచ్చి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేసి ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ ఐక్యవేదిక, బిసి సంఘం నాయకులు కలిశారు. ఈ కార్యక్రమంలో ఐక్యవేదిక రాష్ట్ర జనరల్ సెక్రటరీ పూర్ణకంటి రామారావు, ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ ఐక్యవేదిక రాష్ట్ర కోశాధికారి ఓర్సు శ్రీనివాసరావు, ఐక్యవేదిక వైరా టౌన్ ప్రెసిడెంట్ మోటపోతుల జోజి, జాతీయ బిసి సంక్షేమ సంఘం వైరా నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డు కృష్ణయ్య, కెజి సిరిపురం బిసి సంఘం నాయకులు వార్డు మెంబర్ బొడ్డు రామకృష్ణ, ఇజ్జగాని వెంకటేశ్వరరావు, ఐక్యవేదిక నాయకులు కారుమంచి నాగరాజు పాల్గొన్నారు.

## సీఎం కప్ క్రీడలు ప్రారంభం



**ప్రజాపక్షం/ములకలపల్లి:** ములకలపల్లి గ్రామ హైస్కూల్‌లో సీఎం కప్ క్రీడలను ఉప సర్పంచ్ పువ్వాల లలితారావు ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసం ప్రతిభ పెంపొందిస్తుందని అన్నారు. యువత ఆటల్లో రాణించి రాష్ట్రంలో ములకలపల్లి ఘనత చాటాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో హైస్కూల్ హెడ్ మాస్టర్ లత, పంచాయితీ కార్యదర్శి రవి, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో పూరిల్లు దగ్ధం



**ప్రజాపక్షం/ములకలపల్లి:** ములకలపల్లి కొత్తగంగారం గ్రామానికి చెందిన సుంకుపాక శివ పూరిల్లు విద్యుత్ షాట్ సర్క్యూట్‌తో పూర్తిగా దగ్ధమైంది. ఆ సమయంలో ఇంటిలో ఎవరు లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. ఇల్లు పూర్తిగా బుగ్గిపాలు కావడంతో కట్టు బట్టలతో మిగలడంతో రెండు లక్షల రూపాయలు ఆస్తి నష్టం వాటిల్లిందని ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నారు.

## ఇందిరా ప్రియదర్శిని స్కూల్‌కు అవార్డ్




**ప్రజాపక్షం/పాల్వంచ :** పర్యావరణ పరిరక్షణకు కృషి చేసిన (కేఎల్ఆర్) న్యూ ఇంది రా ప్రియదర్శిని స్కూల్‌కు 2026 వావ్ అవా ర్డులో భాగంగా రన్నప్‌గా నిలిచింది. ఈ సందర్భంగా బుదవారం హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో జరిగిన అవార్డు ప్రధానోత్సవంలో గవర్నర్ జిష్ణుదేవ్‌శర్మ చేతుల మీదుగా కేఎల్ఆర్ సంస్థల సెక్రటరీ కే. సిద్ధార్థరెడ్డి రన్నరప్ అవార్డ్‌ను అందుకొన్నారు.ఈ శ్రీ ఫౌండేషన్ మరియు ఐటిసి సిఎస్ఆర్ వావ్ ప్రాజెక్టు సంయుక్తంగా నిర్వహిస్తున్న వావ్ అవార్డ్స్ 2026 సంవత్సరంలో ఎస్ఎస్‌సి విభాగంలో డ్రై రీసక్లైబుల్ వ్యర్థాల సేకరణలో రన్నరప్ అవార్డుకు న్యూ ఇందిరా ప్రియదర్శిని అవార్డుకు ఎంపిక చేశారు.విద్యార్థుల్లో వ్యర్థాల ఏర్పాటుపై అవగాహన పెంపొదిస్తూ పర్యావరణ హితానికి పాఠశాల చేసిన కృషికి తగిన ఫలితం వచ్చిందని తెలిపారు. నెట్ జీరో లక్ష్య సాధనతో పాటు స్వచ్ఛభారత్ మిషన్‌కు పాఠశాల భాగస్వామ్యం కావటం అభినందనీయమని చైర్ పర్సన్ కే. నాగమణి అన్నారు. అవార్డ్‌తో మాపై మరింత బాధ్యత పెరిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సుమతి తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ యాంత్రీకరణ పథకాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి



**ప్రజాపక్షం/ ఎర్రుపాలెం :** ఎర్రుపాలెం మండలంలోని రైతులు వ్యవసాయ యాంత్రీకరణ పథకాన్ని సద్వినియో గం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి బోయినపల్లి సాయిశివ తెలిపారు. బుధవారం స్థానిక కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వ్యవసాయ యాంత్రీకరణ పథకం 202526 కింద ఎర్రుపాలెం మండలానికి మంజూరైన 5 రోటోవేటర్స్‌కు ఈ నెల 22వతేదీ నుండి 24వ తేదీవరకు ఎర్రుపాలెం రైతు వేదికలో అప్లికేషన్లు తీసుకోవటం జరుగుతుందని తెలిపారు. చిన్న సన్నకారు ఎస్సీ, ఎస్టీ మహిళా రైతులకు 50శాతం సబ్సిడీ, పెద్ద రైతులకు 40శాతం సబ్సిడీ మీద ఇవ్వటం జరుగుతుందని, కావాల్సిన వారు ఆధార్‌కార్డు, పట్టాదారు పాస్ బుక్, పాస్‌పోర్ట్ సైజు 3ఫొటోలతో పాటు రైతుకి తప్పకుండా తన పేరు మీద ట్రాక్టర్ ఉండాలని తెలిపారు.


## కుర్ర సీతమ్మ ఆశయాలను కొనసాగిద్దాం



**ప్రజాపక్షం/కారేపల్లి:** కుర్ర సీతమ్మ ఆశయాలను కొనసాగిద్దామని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి అశోక్ అన్నారు. బుధవారం మదారం గ్రామానికి చెందిన సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ కమిటీ సభ్యులు, ఐకెపి వివోఏలా రాష్ట్ర కార్యదర్శి కుర్ర శ్రీనివాసరావు తల్లి కుర్ర సీతమ్మ మరణించిన సందర్భంగా వారి కుటుంబాన్ని ఆయన పరామర్శించారు. వారి కుటుంబ పెద్దలను కుర్ర కోటేశ్వరరావు, కుర్ర భాస్కర్‌రావులకు మనోధైర్యం కల్పించి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అదే విధంగా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ గ్రామ కమిటీ కార్యదర్శి కావేటి నాగేశ్వరరావు తల్లి కావేటి నాగమ్మ తృతీయ పిత్రుయోగం చెందారు, దానిలో భాగంగా ఆయన మాదారంలో సందర్శించారు. ఈకార్యక్రమంలో శివా నాయక్, రావుల నాగయ్య, తరిమలగిరి నరేష్, ఏనుగుల శివ, పోలేబోయిన నరసింహారావు, చెరుకూరి నరసయ్య, ధరావత్ పుణ్య, తదితరులు పాల్గొన్నారు.

## పులుల సంచారానికి అనుకూలంగా పేట అడవులు



**ప్రజాపక్షం/ అశ్వారావుపేట :** పెద్ద పులుల సంచారానికి అశ్వారావుపేట ప్రాంతంలోని కావడిగుడ్ల ఏరియా సౌత్‌బీట్ అనుకూలంగా ఉన్నట్లు అటవీశాఖ అధికారుల విశ్వసనీయ సమాచారం. ఈ నెల 19 తేదీ రాత్రి కావడిగుడ్ల తూర్పు భాగంలోని సౌత్ జోన్ వీటిలో గుబ్బల మంగమ్మ గుడి అభయ అరణ్య ప్రాంతంలో పెద్ద పులి సంచారం జరుగుతుందని పశువుల కాపరులు గత వారం రోజులుగా విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. అయినప్పటికీ ఈ ప్రాంతంలో పెద్ద పులుల సంచారం ఏముంటుందని ఇవన్నీ వందతులేనని కొందరు అభిప్రాయాలు వ్యక్తం చేసిన సందర్భాలు ఉన్నాయి. అయితే 19వ తేదీ రాత్రి ఆ ప్రాంతంలోని పశువులపై దాడి చేసిన సందర్భాల్లో విడిగా ఉంచిన పశువులు పరారైనట్లు ఆ ప్రాంత వాసులు, అటవీశాఖ అధికారులు సైతం చెబుతున్నారు. అయితే అదే రాత్రి కట్టేసిన పశువులపై దాడి చేసి ఒక పశువును గొంతు కొరికి చంపి రక్తాన్ని తాగి మరో పశువును చంపి పక్కనే ఉన్న వాగులోకి తీసుకెళ్లి దాని మాంసాన్ని భుజించిన సంఘటన వెలుగులోకి రాగా అశ్వారావుపేట అటవీశాఖ ఉన్నతాధికారి మురళీ తన సిబ్బందితో కలిసి సంఘటనా ప్రదేశానికి వెళ్లి పులి ఆనవాళ్లను పాదముద్రలను గుర్తించారు. పులి దాడిలో నష్టపోయిన రైతులను ఆదుకుంటామని రైతులకు హామీ ఇచ్చి గత రెండు రోజులుగా తన సిబ్బందితో కలిసి ఏకారాన్యమైన అభయ అరణ్యంలో అటవీశాఖ అధికారులు రాత్రింబవళ్లు ఆ ప్రాంతంలోనే సంచారాన్ని తీవ్రతరం చేసి వాటికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. ఇప్పటికే ఆ ప్రాంతంలో పులి జీవనానికి ఎటువంటి ఇబ్బంది లేకుండా తగు చర్యలు తీసుకుంటూ వాటిపై ప్రజలు, ఇతర వ్యక్తులు గాని ఎటువంటి దాడులు జరుగకుండా నిఘాను పూర్తిస్థాయిలో ఏర్పాటు చేశారు. ఆయా ప్రాంతాల్లోని గ్రామాల ప్రజలతో ప్రత్యేక సదస్సులు పెట్టి వారికి అవగాహన కల్పిస్తున్నారు. ముఖ్యంగా పశువుల కాపర్లకు ధైర్యం చెప్పి పులి సంచరించే సమయంలో ఆ ప్రాంతం ఏ విధంగా ఉంటుందో వివరిస్తున్నారు. మృగ జీవాలకు అనువైన ఈ దట్టమైన అరణ్య అభయాన్ని పరిశీలించేందుకు డిఎఫ్ఓ సిసిఎఫ్ ఉన్నత అటవీశాఖ అధికారులు ఆ ప్రదేశాన్ని పరిశీలించే అవకాశం ఉన్నట్లు సమాచారం.

## బ్రాహ్మణులు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా ఎదగాలి

**-మున్సిపాలిటీ ఎన్నికల్లో అన్ని పార్టీలు సీట్లు కేటాయించాలి**
**-కేంద్ర మాజీ మంత్రి సముద్రాల వేణుగోపాలచారి**




**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** బ్రాహ్మణులు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా ఎదగాలని కేంద్ర మాజీ మంత్రి సముద్రాల వేణుగోపాల చారి సూచించారు. బుధవారం మండల కేంద్రంలో అఖిల భారత బ్రాహ్మణ ఫ్రంట్ ఆధ్వర్యంలో రాష్ట్ర నూతన కమిటి రాష్ట్ర అధ్యక్షుడు గా ఇంగువ రామకృష్ణ తో పాటు కమిటి ప్రమాణస్వీకారం చేశారు. ముఖ్యఅతిధిగా హాజరై ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. బ్రాహ్మణులను అన్ని రాజకీయ పార్టీలు గుర్తింపు ఇవ్వాలంటే అంతా సంఘటితంగా ముందుకు సాగాలని సూచించారు. త్వరలో జరగనున్న కార్పోరేషన్, మున్సిపాలిటీ ఎన్నికలలో అధిక స్థానలు కేటాయించాలని సూచించారు. తెలంగాణ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పథకాలను బ్రాహ్మణులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇప్పటి వరకు కూడ రేషన్ కార్డులు కూడ తీసుకోకపోవటం బాధకరమని పేర్కొన్నారు. అర్హత కలిగిన ప్రతీ ఒక్కరూ రేషన్ కార్డు పొందాలని సూచించారు. అదే విధంగా ఇందిరమ్మ ఇళ్ల తీసుకోవాలని అన్నారు. 50 లక్షల మంది కి ఉచితంగా ప్రభుత్వం కరెంట్ అందిస్తున్నట్లు తెలిపారు. 70 లక్షల మంది కి కొత్తగా రేషన్ కార్డులు అందించారని అన్నారు. దీని ద్వారా సన్న బియ్యం తో పాటు, వైద్య సేవలు పొందవచ్చునని అన్నారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గం సంఘం బలోపేతం కు కృషి చేయాలని అన్నారు.వృత్తి ధర్మంతో పాటు సమాజంలో ప్రభుత్వం అందించే పథకాల లబ్ధి పొందాలని సూచించారు. రాజకీయ పార్టీలు గుర్తించాలంటే ముందుగా బ్రహ్మణులు ఏకతాటి పై రావాలని, అందుకు వారిలో చైతన్యం తీసుకరావాల్సిన బాధ్యత కమిటి ప్రతినిధుల పై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు తుమ్మల యుగంధర్, సంఘం ప్రతినిధులు సాయినాథ్, కె.నరసింహారావు, ఉమాప్రసాద్, నిశాంత్ శర్మ, లావణ్య, లింగమూర్తి, నరసింహామూర్తి, సర్పంచ్ వెంకటలక్ష్మి, వివిధ పార్టీల ప్రతినిధులు మానుకొండ దుర్గారావు, వడ్డె జగన్, కడియాల నరేష్, ఆశోక్ తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనం నాణ్యతలో రాజీపడొద్దు

**చదువుతో పాటు క్రీడలు చాలా అవసరం**




**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** విద్యార్థులకు ప్రభుత్వం అందించే మధ్యాహ్నం భోజనం నాణ్యత లో రాజీ పడొద్దని మంగాపురతండా సర్పంచ్ ధీరావత్ అశోక్ రాణి సూచించారు. స్థానిక పాఠశాలను బుధవారం సందర్శించారు. విద్యార్థులతో కలిసి మధ్యాహ్నం భోజనం చేశారు. అనంతరం రిపబ్లిక్ డే సందర్భంగా విద్యార్థులకు క్రీడలు నిర్వహించారు. పోటీలను ప్రారంభించి విద్యార్థులతో కలిసి కబడ్డీ ఆడి విద్యార్థులను ప్రోత్సాహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు ప్రతీ ఒక్కరూ సహకరించాలని సూచించారు. మధ్యాహ్నం భోజనం ను ఇంటి దగ్గర తిన్నంత ఫీలింగ్ ఉండేలా అందించాలని అన్నారు. నాణ్యత విషయంలో ఎట్టి "పరిస్థితులలో రాజీ పడొద్దని సూచించారు. అదే విధంగా విద్యార్థులకుచదువు తో పాటు క్రీడలు చాలా అవసరం అన్నారు. గ్రామీణ స్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చెరువుమాధారం మత్స్యపారిశ్రామిక సహకార సంఘం ఉపాధ్యాక్షుడు ధీరావత్ రాధాకృష్ణమూర్తి, సోసైటీ మాజీ చైర్మన్ డి.బాలాజీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## తారు పేరుతో తారుమారు..బీటీ రోడ్డుపై గుత్తేదారు జోరు..!

**- బీటీ రోడ్డు ముసుగులో పెద్ద దోపిడీ**
**-హడావుడిగా రోడ్డు నిర్మాణం చేపట్టిన గుత్తేదారు**
**-పట్టించుకోని ఆర్అండ్‌బి అధికారులు**
**-ప్రజల నుండి విమర్శల వెల్లువ**





**ప్రజాపక్షం/అశ్వాపురం:** అశ్వాపురంలోని మణుగూరు కొత్తగూడెం ప్రధాన రహదారిపై జరుగుతున్న బీటీ రోడ్డు పనులు బయటకు చూస్తే అభివృద్ధిలా కనిపిస్తున్నాయి. కానీ లోతుగా పరిశీలిస్తే ఇది ఆర్అండ్‌బి శాఖ ఇంజనీరింగ్ నిబంధనల ఉల్లంఘనల పుట్టగా మారిందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. పాత రోడ్డును పూర్తి తొలగించకుండా, అవసరమైన టెక్నికల్ ప్రక్రియలు పాటించకుండా, గుత్తేదారు ఇష్టారాజ్యంగా వేస్తున్న తారు రోడ్డు ప్రజల ప్రాణాలపై ప్రయోగంగా మారుతోందన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

### పాత రోడ్డుపైనే కొత్త తారు...ఇది పనియా...?మోసమా...?

రోడ్డు నిర్మాణంలో మొదటి మెట్టు అయిన శాక్రిఫికేషన్ మిల్లింగ్ ప్రక్రియను పూర్తిగా పక్కన పెట్టారు. పాత బీటీ లేయర్‌లో సబ్ సర్ఫేస్ లోపాలను తొలగించకుండా నేరుగా కొత్త తారు పోయడం ఇంజనీరింగ్ పరంగా అత్యంత ప్రమాదకర చర్య. ఇలా చేస్తే పాత లోపాలన్నీ కొత్త రోడ్డులోనే ప్రతిబింబిస్తాయని ఐఆర్సి 37, మోర్త్ స్పష్టంగా చెబుతున్నాయి. అయినా గుత్తేదారు ఈ నిబంధనలను గాలికి వదిలేశాడన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

### లేయర్ స్ట్రక్చర్ గల్లంతు...

సాధారణంగా బీటీ రోడ్డు నిర్మాణంలో సబ్ గ్రేడ్, కంపెక్షన్ టుజిఎస్‌బి నుండి డబ్ల్యూఎమ్ఎమ్‌టు డిబిఎంటుబిసి అనే లేయర్ వ్యవస్థ తప్పనిసరి, కానీ ఇక్కడ సబ్ గ్రేడ్ పరీక్షలు లేవు, సిబిఆర్ విలువల ఆధారాలు లేవు, డబ్ల్యూఎమ్ఎమ్ కంపాక్షన్ రికార్డులు లేవు అంటే రోడ్డు బలం ఎంత ఉందో ఎవరికీ తెలియని పరిస్థితి. ఇది ప్రజలను మోసం చేయడమే కాక ప్రభుత్వ ధనాన్ని నీళ్లలో పోసినట్టేనని విమర్శలు వస్తున్నాయి.

### డ్రైనేజీ లెవెల్ దాటని రోడ్డు...వరదలకు లైసెన్సా....?

రోడ్డును డ్రైనేజీ కంటే తక్కువగా వేయడం ఇంజనీరింగ్ లోకంలో తీవ్రమైన తప్పిదంగా పరిగణిస్తారు. క్యాంపర్, లాంగిట్యూల్ స్లోప్, క్రాస్ ఫాల్లాంటివి సరిగా పాటించకపోవడం వల్ల వర్షపు నీరు రోడ్డుపైనే నిలిచి బిటుమెన్ బంధాన్ని బలహీనపరుస్తుంది. ఫలితంగా కొద్ది నెలల్లోనే పిట్టింగ్, రటింగ్, పోతులు లాంటివి అంటే నిధులు ఖర్చు అవుతాయి. ఫలితం శూన్యం.

### ట్రాఫిక్ సేఫ్టీ గాలిలో..ప్రజల ప్రాణాలే ప్రయోగశాల....!

పనులు జరుగుతున్న ప్రాంతంలో ట్రాఫిక్ డైవర్షన్ ప్లాన్, బరికేడింగ్, వార్నింగ్ సైన్ బోర్డ్స్ డిస్ట్రిక్ట్ కంట్రోల్, ఏవీ కనిపించడం లేదు. ప్రస్తుతం మేడారం జాతరకు తరలి వెళ్తున్న వాహనాల సంఖ్య అధికంగా ఉన్నది. దానితో పాటు మినీ మేడారంకు వందలాదిగా ప్రయాణాలు కడుతున్నారు. వ్యాపార సముదాయాలు ఈ వారం రోజులు కిటికిటలాడుతూ ఉంటాయి. ఈ సమయంలో రోడ్డు నిర్మాణం చేపడుతూ అందరికీ ఇబ్బందులు గురిచేస్తూ గుత్తేదారు నిర్లక్ష్యం వహిస్తున్నాడు. దుమ్ము మేఘాల్లో వాహనదారులు ప్రయాణిస్తూ ప్రమాదాలకు గురవుతున్నారు. ప్రత్యేకంగా ద్విచక్ర వాహనదారుల పరిస్థితి దయనీయంగా మారింది. క్వాలిటీ కంట్రోల్ లోపం కాగితాల మీద సూపర్ అని అధికారులు ఇవ్వడం తారు రోడ్డు పనుల్లో తప్పని సరిగా చేయాల్సిన మార్షల్ స్టెబిలిటీ టెస్ట్, బిట్యుమెన్ పెనిస్ట్రేషన్ టెస్ట్, కోర్ కటింగ్ ఫర్ థిక్నెస్ ఇవన్నీ నిజంగా జరిగాయా...అన్న సందేహాలు తలెత్తున్నాయి. ఇదంతా క్వాలిటీ కంట్రోల్ కాదు కాగితాల మాయాజాలమన్న విమర్శలు వెల్లువెత్తున్నాయి.

### కొత్త బీటీ రోడ్డు మొదటి రోజే అసలు రూపం బయటపడుతోంది...

తారు మందం గణనీయంగా తగ్గించడంతో, అడుగులు వేస్తేనే రోడ్డు కిందకు ఒత్తుకొని పోతూ బీటలు వారినట్టుగా కనిపిస్తోంది. సరైన కాంప్లెక్షన్ లేకపోవడం, నిబంధన ప్రకారం లేయర్ మందం పాటించకపోవడమే దీనికి కారణమని నిపుణులు చెబుతున్నారు. ఇలాంటి పరిస్థితిలో ఈ రోడ్డు భారీ వాహనాల భారాన్ని ఎలా తట్టుకుంటుందన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. బీటీ రోడ్డు వేసిన వెంటనే పైన చల్లే బ్లాటింగ్ మెటీరియల్ లేదా యాంటీ స్ట్రిప్పింగ్ డస్ట్ అంటారు దీనిని సాధారణంగా ఇది సన్నని ఇసుక, రాయి పొడి లేదా చునమా పొడిగా ఉంటుంది. దీని ఉద్దేశ్యం పైపైన ఉన్న అదనపు తారును శోషించడం. వాహనాల టైర్లకు తారు అంటకుండా ఉండటం మాత్రమే. కానీ ఇప్పుడు వేసిన బీటీ లేయర్ మందం తక్కువగా ఉన్నప్పుడు ఈ పౌడర్ ఎక్కువగా చల్లితే, తారు బంధం బలహీనపడి రోడ్డు త్వరగా పగిలే ప్రమాదం కూడా ఉంటుంది. అసలు వేసిన రోడ్డు పైన మరొక లేయరు ఉంటుందా లేదా అనేది కూడా మీనమాసంగా ఉంది. ఇది అభివృద్ధి కాదని, ప్రజాధనంతో జరుగుతున్న ప్రమాదకర ప్రయోగమన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

### గుత్తేదారికి అడ్డుకట్ట వేయని అధికారుల మౌనం...

ఇంత స్పష్టమైన నిబంధనల ఉల్లంఘన జరుగుతున్నా ఆర్అండ్‌బి శాఖ ఇంజనీరింగ్ అధికారులు మౌనం వహించడం ప్రజల్లో అనుమానాలకు తావిస్తోంది. గుత్తేదారి నిర్లక్ష్యంపై చర్యలు తీసుకోకపోతే ఇది ప్రజాధనం దోపిడీగా మారే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## మున్సిపల్ రేసులో మిట్టపల్లి కృష్ణవేణి

**-కాంగ్రేస్ పార్టీ ఆదేశిస్తే పోటీ చేస్తాం**
**-మిట్టపల్లి నాగి(నాగేశ్వరరావు)**




**ప్రజాపక్షం/వైరా:** వైరా మున్సిపాదలిటీ పరిధిలోని 12వ వార్డులో మాజీ రైతు బంధు మండల కన్వీనర్ జిల్లా కాంగ్రేస్ సీనియర్ నాయకులు, ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాతకు అత్యంత సన్నిహితుడిగా ఉంటున్న మిట్టపల్లి(నాగేశ్వరరావు) నాగి సతీమణి మిట్టపల్లి కృష్ణవేణి బరిలో ఉన్నారు. వైరా మున్సిపాలిటీ మున్సిపాల్ చైర్‌పర్సన్ జనరల్ మహిళ రిజర్వేషన్ కావడంతో మిట్టపల్లి కృష్ణవేణి చైర్‌పర్సన్ మున్సిపాల్ రేసులో ఉన్నట్లు తెలుస్తుంది. కాంగ్రేస్ పార్టీలో నిబద్ధత గల నాయకుడిగా పేరు ఉన్న మిట్టపల్లి నాగేశ్వరరావు, సతీమణి, మిట్టపల్లి కృష్ణవేణి మున్సిపాల్ బరిలో ఉన్నారు. 1995లో వార్డు సభ్యులుగా, జిల్లా కాంగ్రేస్ నాయకులుగా, వ్యాపార రంగంలో మంచి పేరు ఉన్న మిట్టపల్లి నాగేశ్వరరావు సతీమణి కృష్ణవేణి కాంగ్రేస్ అధిష్టానం ఆదేశిస్తే మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డు నుంచి పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నామని తెలుపుతున్నారు. ఇప్పటికే పోటీ చేయాలని బలంగా కాంగ్రేస్ పార్టీ నాయకులు, ఆయన అనుచరులు నుంచి ఒత్తిడి వస్తున్నట్లు తెలుస్తుంది.

## ఇరవెండిలో వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం



**ప్రజాపక్షం/బూర్గంపాడు:** మండల పరిధిలోని ఇరవెండి గ్రామ పంచాయితీ పల్లెదవాఖానలో చిన్న పిల్లలకు ప్రతి నెల వేయాల్సిన వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అర్హులైన చిన్నారులకు టీకాలు వేసి, తల్లిదండ్రులకు ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఇరవెండి గ్రామ పంచాయితీ ఉప సర్పంచ్ మహంకాళి రామారావు పాల్గొని తల్లిదండ్రులను ఉద్దేశించి మాట్లాడారు. మూఢనమ్మకాలకు లోనుకాక ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను తప్పకుండా సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో పల్లెదవాఖాన సిబ్బంది పి జ్యోతి(ఎంఎల్‌హెచ్‌పీ), పి సుందర్ వాణి, ఎస్ సుజాత(ఏఎన్ఎం), ఆశా కార్యకర్తలు ఈ తారాదేవి, కె సీత, కె పద్మ పాల్గొన్నారు.

## సికింద్రాబాద్, మణుగూరు రైలుకు కారేపల్లిలో హోల్టింగ్ పునరుద్ధరణ



**ప్రజాపక్షం/కారేపల్లి:** సికింద్రాబాద్, మణుగూరు సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ 12745 రైలుకు నేటి నుండి కారేపల్లి రైల్వే స్టేషన్‌లో నిలుపుదలను పునరుద్ధరిస్తూ రైల్వే అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. మణుగూరు నుండి సికింద్రాబాద్‌కు వెళ్లేటప్పుడు ఈ రైలు కు కారేపల్లి రైల్వే స్టేషన్‌లో హోల్టింగ్ ఉండగా తిరుగు ప్రయాణంలో సికింద్రాబాద్ నుండి మణుగూరు వచ్చేటప్పుడు కారేపల్లి స్టేషన్‌లో హోల్టింగ్ లేదు. ఈ సమస్యతో పాటు కరోనా సమయంలో రద్దు అయిన మిగతా రైళ్ళను పునరుద్ధరించాలని, భద్రాచలం రోడ్డు తిరుపతి మధ్య కొత్త రైలును నడపాలని కోరుతూ సామాజిక కార్యకర్త ఇందుర్తి సురేందర్ రెడ్డి ఇటీవల కారేపల్లి పర్యటనకు వచ్చిన ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామ సహాయం రఘురామిరెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన ఎంపీ ఈ విషయాలను రైల్వే జనరల్ మేనేజర్ దృష్టికి తీసుకువెళ్లారు. ఇందులో భాగంగా సికింద్రాబాద్ మణుగూరు సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌కు కారేపల్లి స్టేషన్‌లో హోల్టింగ్ కల్పిస్తూ రైల్వే అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సమస్య పరిష్కారానికి కృషి చేసిన ఎంపీ రఘురాంరెడ్డికి సామాజిక కార్యకర్త సురేందర్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

## బోటితండా సర్పంచ్ మృతి

**-నివాళులర్పించిన మాజీ ఎంఎల్‌ఏ రాములు నాయక్**



**ప్రజాపక్షం/కారేపల్లి:** నూతనంగా ఏకగ్రీవంగా ఎన్నికైన బోటితండా సర్పంచ్ భూక్య తులసిరామ్ అనారోగ్యంతో బుధవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న వైరా మాజీ ఎంఎల్‌ఏ లావుడియా రాములు నాయక్ వారి పార్థివ దేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. మాజీ ఎంఎల్‌ఏ వెంట మాజీ ఎంపీపీ మాలోత్ శకుంతల, మాజీ వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, మాజీ మండల ప్రధాన కార్యదర్శి అజ్మీర వీరన్న, చిమలపాడు మాజీ సర్పంచ్ మాలోత్ కిషోర్, బోటితండా మాజీ సర్పంచ్ మౌనిక, పాటిమీదగుంపు మాజీ సర్పంచ్ శంకర్, మాజీ ఎంపిటిసి ధనరాజ్, నాయకులు రవీందర్, చందర మత్రు, రాజా, స్థానిక నాయకులు, తదితరులు నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

## సోషల్ స్టడీస్‌లో చెగోమ్మ విద్యార్థుల ప్రతిభ




**ప్రజాపక్షం/కూసుమంచి:** మండలంలోని చెగోమ్మ జిల్లా పరిషత్‌లో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులు సాంఘిక శాస్త్రంలో తమ ప్రతిభ కనబరిచారు. వివరాల్లోకి వస్తే మండల కేంద్రమైన కూసుమంచి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం నిర్వహించిన మండల స్థాయి సోషల్ స్టడీస్ టాలెంట్ టెస్ట్ ఇంగ్లీష్ మీడియం విభాగంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చెగోమ్మ 10వ తరగతి విద్యార్థినిలు కె స్నేహ ప్రథమ స్థానం, టి జోషిత ద్వితీయ స్థానంలో నిలిచి తమ ప్రతిభను కనబరిచారు. ఫిబ్రవరి రెండో తారీఖున జరగబోయే ఖమ్మం జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్‌కు ఎంపిక అయినారు. ప్రథమ, ద్వితీయ రెండు స్థానాలు సాధించిన విద్యార్థులను జెడ్‌పిహెచ్ఎస్ చెగొమ్మ సోషల్ స్టడీస్ ఉపాధ్యాయులు వి శ్రీనివాసరావు, ప్రధానోపాధ్యాయులు టి రాధాకృష్ణ, ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు టీ చంద్రశేఖర్, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు అమృ మాస్టారు, సిహెచ్ రవి కిరణ్, యాదగిరి, షహనాస్ బేగం, రమణ, పాఠశాల సిబ్బంది అభినందించారు.

# ప్రజా ఉద్యమాలకు పునరంకితం



**-సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి. రాజా**
**-బెలూన్లు ఎగురవేసిన సిపిఐ నేతలు**

**ప్రజాపక్షం/ఖమ్మం :** ప్రజా ఉద్యమాలకు పునరంకితమవుతున్నామని భవిష్యత్తులో విస్తృత ప్రాతిపదికన ప్రజా ఉద్యమాలను నిర్వహించనున్నామని సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి. రాజా తెలిపారు. సిపిఐ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా ఖమ్మంలో జరిగిన జాతీయ స్థాయి సమావేశాలు ముగిసిన సందర్భంగా బుధవారం సాయంత్రం సిపిఐ నాయకులు బెలూన్లు ఎగురవేశారు. సమావేశ స్థలం వద్ద ఎర్రటి బెలూన్లకు సిపిఐ జెండాలు కట్టి గాలిలోకి ఎగురవేశారు. పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా రాజా మాట్లాడుతూ ప్రజాస్వామ్య పరిరక్షణ లక్ష్యంగా కార్యాచరణ చేపడతామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జాతీయ నాయకులు పల్లా వెంకటరెడ్డి, కె. రామకృష్ణ, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, ఎస్‌కె సాబీర్‌పాషా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి ముప్పాల నాగేశ్వరరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, పలువురు రాష్ట్ర సమితి సభ్యులు, జిల్లా కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పర్యాటక ప్రాంతంగా పులిగుండాల అభివృద్ధి



**-జిల్లా అటవీ శాఖాధికారి సిద్దార్థ్ విక్రం సింగ్**

**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** జిల్లాలో ప్రకృతి పర్యాటకానికి కేరాఫ్ అడ్రస్‌గా మారుతున్న పులిగుండాలలో ఎకో టూరిజాన్ని అభివృద్ధి చేస్తున్నట్లు జిల్లా అటవీ శాఖాధికారి సిద్దార్థ్ విక్రం సింగ్ తెలిపారు. బుధవారం జిల్లా అటవీ శాఖాధికారి సిద్దార్థ్ విక్రం సింగ్, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ పులిగుండాల పర్యాటక కేంద్రాన్ని సందర్శించి అక్కడ జరుగుతున్న అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సందర్శకుల భద్రత, వసతులు, పర్యావరణ పరిరక్షణను దృష్టిలో ఉంచుకుని అధికారుల బృందం ప్రాజెక్టులోని ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా సమీక్షించారు. ఈ సందర్భంగా డిఎఫ్‌వో మాట్లాడుతూ పర్యాటకుల కోసం పూర్తి స్థాయి వసతులతో కాటేజీలతో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పార్కింగ్ ప్రాంతాల్లో, కాటేజీలలో నిరంతరం విద్యుత్ సౌకర్యం, లైటింగ్ వ్యవస్థ ఉండేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. పర్యాటక ప్రాంతంలో పారిశుధ్యానికి పెద్దపీట వేస్తున్నట్లు తెలిపారు. టాయిలెట్ బ్లాక్‌లను కూడా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. వాచ్‌టవర్ ద్వారా ప్రకృతిని వీక్షించేలా, పూర్తి సమాచారం ఉండేలా సూచిక బోర్డులను ఏర్పాటు చేస్తున్నామన్నారు. పులిగుండాలలోని అపారమైన ప్రకృతి సంపదను పర్యాటకపరంగా వినియోగించుకోవడం ద్వారా జిల్లా ఆదాయం పెరగడమే కాకుండా స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు మెరుగవుతాయన్నారు. పనులను త్వరితగతిన పూర్తి చేసి పర్యాటకులకు అందుబాటులోకి తీసుకు వచ్చేందుకు అధికారులు తగు చర్యలు తీసుకోవాలని వారు ఆదేశించారు.

# చెరువు సమీప వీధితో ప్రజల ఇక్కట్లు..!

**- అనేక ఏళ్లుగా ప్రజల ఇబ్బందులు**
**-శాశ్వత మరమ్మతులు చేపట్టేదెన్నడో..?**
**-కొత్త పాలక వర్గం సమస్య పరిష్కరించేనా..!?**

**ప్రజాపక్షం/బోనకల్:** మండలంలోని ముష్టికుంట్లలో చెరువు సమీపంలో ఉన్న వీధిలో వర్షాకాలంలో వర్షపు నీరు, డ్రైనేజి నీరు చేరి ప్రజలు అనేక రకాలుగా ఇక్కట్లు పడుతున్నారు. గతంలో పలువురు సైడ్ డ్రైనేజిని ఆక్రమించడంతో వర్షపు నీరు చెరువులోకి వెళ్లకుండా సమీప వీధిలోకి పెద్ద ఎత్తున నీరు చేరేది. దీంతో వీధిలో నివసించేవారు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. దీనిపై ప్రజావాణిలో ప్రత్యేక అధికారులకు, స్థానిక ఉపముఖ్యమంత్రి భట్టీ విక్రమార్కకు ఫిర్యాదు చేయడంతో అధికారులు ఆక్రమణ తొలగించడం జరిగింది. అయినప్పటీ తాత్కాల్కికంగా సమస్య పరిష్కరించినప్పటికీ, శాశ్వతమైన పరిష్కారం లభించకపోవడంతో స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చెరువు దగ్గర ఉండటం, వీధి లోతట్టులో ఉండడం, వర్షకాలంలో వర్షపు నీరు ఎక్కువ మొత్తంలో ఈ వీధి గుండా ప్రవహించడంతో పెద్ద మొత్తంలో నీరు ఈ వీధిలోని ఇళ్లలోకి చేరి పెంకుటిల్లు, మట్టి ఇళ్లు దెబ్బతింటున్నాయి. వర్షకాలం వారాల తరబడి నీరు ఉండడం, ఆ తర్వాత ఆ నేల ఎడిపోవడానికి మరో వారం పట్టటంతో ఆ వీధిలోని ఇళ్లకు చెదలు వచ్చి శిథిలావస్థకు చేరుతున్నాయి.

**-సిమెంట్ రోడ్డు, డ్రైనేజీలను నిర్మించాలి**

**చింతాల ఏడుకొండలు, ముష్టికుంట్ల**



అనేక యేళ్లుగా వీధిలో ఎటువంటి మరమ్మత్తులు చేయకపోవడం, చెరువు దగ్గరగా ఉండడంతో వర్షపు నీరు వీధిలో చేరుతుంది. వీధిలోని మట్టి రోడ్డును ఎత్తుపెంచి, సిసి రోడ్డు, డ్రైనేజీలను ఏర్పాటు చేయాలి. తాత్కాలిక మరమ్మత్తులు కాకుండా శాశ్వతమైన పనులు చేయడంతోనే సమస్య పరిష్కారం అవుతుంది.

**-పెంకుటిల్లు దెబ్బతిని శిథిలావస్థకు చేరింది**

**ఆకెన వెంకన్న, ముష్టికుంట్ల**



వర్షపు నీరు పెద్ద ఎత్తున ఇంటిలోకి చేరి రోజుల తరబడి ఉండడంతో పెంకుటిల్లు దెబ్బతింది. మట్టి గొడలు నీటిలో నానడం వల్ల పై కప్పు కలపకు చెదలు పట్టి దెబ్బతింటున్నాయి. ఇలాగే మరో రెండేళ్ల వర్షపు నీరు ఇళ్లలోకి చేరితే ఇళ్లు పూర్తిగా శిథిలావస్థకు చేరుతుంది. ఇళ్లు పూర్తిగా ధ్వంసం అవుతుంది. వీధిని ఎత్తు పెంచాలి. డ్రైనేజీలను ఏర్పాటుతో పాటు, సిమెంట్ రోడ్డును నిర్మించాలి.

**-గ్రామంలో మౌళిక సదుపాయాలను కల్పించాలి**

**ఆకెన పవన్, సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు**



గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలి. పల్లె దవాఖాన శిథిలావస్థకు చేరింది. వర్షకాలంలో వరద నీరు చేరి దోమలకు ఆవాసంగా మారుతుంది. నూతన బిల్డింగ్ మంజూరుకు పాలకవర్గం కృషి చేయాలి. ముఖ్యంగా శశ్మాన వాటికలో విద్యుత్ మోటర్ లేకపోవడంతో అంత్యక్రియలకు వచ్చే వారు తీవ్ర ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు. తక్షణమే విద్యుత్ మోటారు ఏర్పాటు, నీటిట్యాప్‌లను ఏర్పాటు చేయాలి. ప్రధాన రహదారులలో సైడ్ డ్రైన్‌లను దాటి ప్రహరీ గోడలను నిర్మించడంతో రాకపోకలకు తీవ్ర ఆటంకంగా మారాయి. సైడ్ డ్రైన్ పూడిక, దోమల ఉధృతి కట్టడి చేయాలి.

## సాంఘికశాస్త్ర ప్రతిభా పరీక్ష



**ప్రజాపక్షం/ రఘునాథపాలెం :** మండల కేంద్రమైన రఘునాథపాలెంలో సాంఘికశాస్త్ర ప్రతిభా పరీక్షను బుధవారం నిర్వహించారు. ఈ ప్రతిభా పరీక్షలో రఘునాథపాలెం ఉన్నత పాఠశాలకు చెందిన టి. నిసూచిత, జి. అక్షయ ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచారు. ప్రతిభ చాటిన విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు.

## సిఎం కప్ క్రీడా పోటీలు ప్రారంభం





**ప్రజాపక్షం/రఘునాథపాలెం :** సిఎం కప్ క్లస్టర్ స్థాయి క్రీడా పోటీలు ప్రారంభమయ్యాయి. బుధవారం మండల పరిధిలోని రఘునాథపాలెం, మంచుకొండ, చిమ్మపుడి క్లస్టర్ల పరిధిలో క్రీడా పోటీలు ప్రారంభమయ్యాయి. రఘునాథపాలెంలో సర్పంచ్ గాజుల కృష్ణారావు, మంచుకొండలో సర్పంచ్ తేజావత్ శంకర్, పాపటపల్లిలో సర్పంచ్ ఊయ్యూరు ద్రాక్షవతి లు పోటీలు ప్రారంభించారు. ఖోఖో, వాలీబాల్, కబడ్డీ పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన వారు మండల స్థాయిలో జరగనున్న పోటీల్లో పాల్గొననున్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, హెచ్‌ఎంలు, పిఈటిలు తదితరులు పాల్గొన్నారు.

## సిఎం కప్ పోటీలు ప్రారంభం



**ప్రజాపక్షం/ బోనకల్ :** బోనకల్ మండలంలోని కలకోట క్లస్టర్‌లో సిఎం కప్ క్రీడా పోటీలను బుధవారం ఎంఇఓ దామాల పుల్లయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడా పోటీల వలన విద్యార్థుల్లో మానసికోల్లాసాన్ని పెంపొందిస్తాయని, శారీర దృడత్వం పెరుగుతుందని అన్నారు. గ్రామస్థాయిలో మెరుగైన క్రీడాకారులను ఎంపిక చేసి సరైన శిక్షణ మార్గంలో నడిపించినప్పుడు వారికి మంచి భవిష్యత్ ఇచ్చిన వారమవుతామని పేర్కొన్నారు. అనంతరం వివిధ క్రీడాపోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతుల ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం సునీల్, పిడి, ఉపాధ్యాయులు, క్రీడాకరులు తదితరులు పాల్గొన్నారు.

## అక్షర ప్రవీణ పురస్కారం అందుకున్న మౌలాలి



**ప్రజాపక్షం/కల్లూరుః** కల్లూరు మండల పరిధిలోని పేరువంచ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తున్న మౌలాలి అక్షర ప్రవీణ ప్రతిభ పురస్కారం బుధవారం అందుకున్నారు. తెలుగు భాష సాహిత్య పరిరక్షణ ధ్యేయంగా సాహిత్య సాంస్కృతిక నిర్వహించిన పట్టాభిషేక కార్యక్రమంలో సమాజ హిత రచనలతో విశేష గుర్తింపు పొందిన ఉపాధ్యాయునికి అక్షర ప్రవీణ ప్రతిభ పురస్కారం బుధవారం విజయవాడలో అందజేయబడింది. ఆయన కవిత్వాలు ద్వారా మూఢనమ్మకాలు సమాజంలో వ్యతిరేకమైన కార్యకలాపాలు పేకాట జూదం అంతరించిపోతున్న మానవ సంబంధాలు తదితర అంశాలపై రచనల ద్వారా ఈ పురస్కారాన్ని అందుకున్నారు. దీంతో ఆయన పురస్కారం అందుకోవడం పట్ల సర్పంచ్ కీసర నిర్మల, ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు, మండల ప్రజలు, ప్రముఖులు హర్షిస్తూ వారిని అభినందించారు.

## సబ్ రిజిస్ట్రార్‌లో ఆన్లైన్ పనిచేయక ఇబ్బందులు పడ్డ రెండు మండలాల ప్రజలు



**ప్రజాపక్షం/కల్లూరుః** కల్లూరులోని సబ్ రిజిస్టర్ కార్యాలయంలో మంగళ బుధవారం లలో ఆన్లైన్ పనిచేయక తల్లాడ, కల్లూరు మండలాలకు చెందిన ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కొనుగోలు, అమ్మకాలు, రిజిస్ట్రేషన్లు, కొరకు సబ్ రిజిస్టర్ కార్యాలయం వద్దకు గత రెండు రోజుల నుంచి ఆన్లైన్ పనిచేయక పోవడం వల్ల నిరాశతో ఉన్నారు. ప్రతిరోజు ఐదు నుంచి పది రిజిస్ట్రేషన్లు అవుతుండగా రెండు రోజుల నుంచి ఆన్లైన్ రిజిస్ట్రేషన్లు కానందున అటు ప్రభుత్వానికి నష్టం ఇటు ప్రజలకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆన్లైన్ పనిచేయకపోవడం వల్ల రెండు మండలాల ప్రజలు గత రెండు రోజులుగా అష్ట కష్టాలు పడుతున్నారు. దీంతో రిజిస్ట్రేషన్ ల కొరకు చాలా దూరం నుంచి వచ్చిన ప్రజలు కార్యాలయం ముందు పడిగాపులు కాస్తూ ఎదురుచూస్తున్నారు రెండు రోజుల నుంచి తల్లాడ కల్లూరు మండలాల ప్రజలు అవసరాల కోసం వచ్చిన వారు ఇబ్బందులు పడుతూ వెనక్కి తిరిగిపోతున్నారు. ఇన్చార్జి సబ్ రిజిస్టర్ ను వివరణ కోరగా ఈ విషయమై ఆన్లైన్ నెట్ నిర్వహణ అధికారులకు ఫిర్యాదు చేయడం జరిగిందని పేర్కొన్నారు.

# నరసాపురంలో సమ్మక్క సారలమ్మ జాతర

**-జాతరకు పోటెత్తిన భక్తులు.. రాజకీయ నేతలు**
**-వన దేవతలను దర్శించుకున్న వద్దిరాజు రవిచంద్ర, రేగా**





**ప్రజాపక్షం/జూలూరుపాడు:** జూలూరుపాడు మండలపరిధిలోని పడమట నర్సాపురం గ్రామంలో కొలువైన వనదేవతలను దర్శించుకోడానికి ఈ గిరిజన జాతర ప్రారంభమయ్యింది. దీంతో అమ్మవార్లను దర్శించుకునేందుకు సామాన్యులే కాదు రాజకీయ ప్రముఖులు కూడా నరసాపురం చేరుకుంటున్నారు. ఈ జాతరలో సమ్మక్క సారలమ్మ అమ్మవార్లను రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు, బీఆర్ఎస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు యల్లంకి సత్యనారాయణ, వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు దర్శించుకొని జిల్లా ప్రజలను చల్లగా దీవించాలని వేడుకున్నారు. మొక్కులు తీర్చుకున్నారు. మండలం పడమటి నరసాపురం గ్రామంలో జరుగుతున్నటువంటి వనదేవతల సమ్మక్క సారలమ్మ తల్లుల జాతరలో మొదటి రోజు పూజా కార్యక్రమాలను కమిటీ వారు ఘనంగా నిర్వహించిరు. ఈ పూజా కార్యక్రమాలలో రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర పాల్గొని వనదేవతలను దర్శించుకున్నారు. వీరితో పాటు బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా నాయకులు రేగా కాంతారావు కూడా పాల్గొన్నారు. వీరికి ఆలయ కమిటీ సభ్యులు సాంప్రదాయ నృత్యాలతో స్వాగతం పలికారు. మూడు రోజులు ఈ జాతర అంగరంగ వైభవంగా జరుగుతుంది చుట్టు ప్రక్కల ఉన్న గ్రామాలలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవార్లకు మొక్కులు చెల్లించుకుంటున్నారు. మొక్కులు చెల్లించుకొనుటకు వచ్చు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని కమిటీ నిర్వాహకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు దిండిగాల రాజేందర్, భూక్యా దళ్ సింగ్ నాయక్, లక్కినేని సురేందర్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు చాపలమడుగు రామ్మూర్తి, యాదల్లపల్లి వీరబద్రం, దారావత్ దేవిక, బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు తాళ్లూరి రామారావు, రెడ్డిబోయిన రాము, పురస్తపురవు రామకృష్ణ పోతురాజు రామారావు, గుమ్మడి వెంకటేశ్వర్లు, మద్దిశెట్టి ప్రకాష్, కట్టం మహేన్ రావు, ఇల్లంగి తిరుపతి పదిమళ్ళ రాంబాబు మరియు తదితరులు నాయకులు పాల్గొన్నారు.

# ఆర్గానిక్ వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించిన డిగ్రీ విద్యార్థులు




**ప్రజాపక్షం/పాల్వంచ :** పాల్వంచ ప్రభుత్వ అటానమస్ డిగ్రీ కళాశాల విద్యార్థులు పాల్వంచ పేటచెరువులోని చరిత ఆర్గానిక్ వ్యవసాయ, సోలార్ డ్రయర్స్ క్షేత్రాన్ని బుదవారం సంధర్శించారు. ఈ సంధర్భంగా ఆర్గానిక్ సాగు విధానాలు, రసాయన రహిత వ్యవసాయం, బయో ఎరువుల వినియోగం పద్ధతులతో సాగు విధాన వివరాలను తెలుసుకొన్నారు. సోలార్ డ్రయింగ్ పద్ధతులతో జరిగే విలువ జోడింపును ప్రత్యక్షంగా తెలుసుకొన్నారు.ఆర్గానిక్ కూరగాయలు, పండ్లు, పొడర్లు, ఇతరత్రా ఆహార ఉత్పత్తులను ప్రాసెస్ చేసే విధానాలపై నిర్వాహకులు విద్యార్థులకు సవివరంగా తెలిపారు. ఈ సంధర్భంగా కళాశాల వాణిజ్య విభాగాధిపతి పారెల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ ఆర్గానిక్ సాగు ద్వారా కేవలం పంటల ఉత్పత్తి కాకుండా ప్రాసెసింగ్, ప్యాకేజింగ్, బ్రాండింగ్, మార్కెటింగ్, డిజిటల్ ఫ్లాట్‌ఫార్మ్‌ల ద్వారా క్రయ విక్రయాలతో మంచి లాభాలను గడించవచ్చని చెప్పారు. సోలార్ డ్రయర్స్, ఆర్గానిక్ ఫౌడర్‌లు, పికిల్స్, బయో ఎరువుల తయారీ వంటి వాటితో గ్రామీణ మహిళలకు స్వయం ఉపాధి లభిస్తుందన్నారు. అదీ కాక ప్రజలు ఆర్గానిక్ పంట ఉత్పత్తులతో ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అద్యాపకులు బి. రమేష్, దివ్య, తేజ, విద్యార్థులు, చరిత ఆర్గానిక్ నిర్వాహకులు భీమన్న పాల్గొన్నారు.

# సింగరేణిలో సైట్ విజిట్ విధానాన్ని రద్దు చేయాలి

**- వినతి పత్రం ఇవ్వకుండా అడ్డుకున్న పోలీసులు**
**- తల్లి సింగరేణికి వినతి పత్రం సమర్పించిన టిబిజికేఎస్**



**ప్రజాపక్షం/కొత్తగూడెం :** సింగరేణి సంస్థలో సైట్ విజిట్ విధానాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిందని, దానిని వెంటనే రద్దు చేయాలని కోరుతూ బిఆర్ఎస్, టిబిజికేఎస్ ఆధ్వర్యంలో బుధవారం కొత్తగూడెం సింగరేణి ఏరియా హెడ్ ఆఫీస్ ఎదుట ధర్నా చేపట్టిన నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్దపెట్టున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఎంపి వద్దిరాజు రవిచంద్ర, మాజీ ఎంఎల్‌ఏ రేగా కాంతారావు, వనమా వెంకటేశ్వరరావులు మాట్లాడుతూ సింగరేణిలో కాంగ్రెస్ ప్రభుత్వం మితమీరిన జోక్యాన్ని తగ్గించుకోవాలన్నారు. సైట్ విజిట్ విధానంతో ఇష్టాను సారంగా పిలిచిన టెండర్లు మొత్తాన్ని తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మల్లు భట్టి విక్రమార్కతో పాటు మరో మంత్రి మూకుమ్మడిగా సింగరేణిలో సొంత పెత్తనాన్ని మొదలుపెట్టి సైట్ విజిట్ విధానానికి తెరలేపి తమ వారికి మేలు చేకూర్చుకునేలా, సింగరేణి సొమ్మును అప్పనంగా దోచిపెట్టేలా కుటిల ప్రయత్నాలు సాగిస్తున్నారని విమర్శించారు. సింగరేణిలో 49 శాతం వాటా ఉన్న కేంద్ర ప్రభుత్వం సైట్ విజిట్ విధానాన్ని ఎలా అంగీకరించిందని, దీనిపై కేంద్ర బొగ్గు శాఖా మంత్రి ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. కేవలం సింగరేణిలో మాత్రమే సైట్ విజిట్ విధానాన్ని ప్రవేశపెట్టారని, దీనిని రద్దు చేసి సిబిఐతో విచారణ చేయించాలని డిమాండ్ చేశారు. లేదంటే సింగరేణి సంస్థను కాపాడుకునేందుకు మరో పోరాటం చేయక తప్పదని హెచ్చరించారు. అనంతరం సింగరేణి అధికారులకు వినతి పత్రాన్ని అందివ్వడానికి లోపలికి వెళ్లేందుకు ప్రయత్నించగా పెద్ద ఎత్తున మోహరించిన పోలీసులు అడ్డుకున్నారు. దీంతో హెడ్ ఆఫీస్ ముందు ఉన్న తల్లి సింగరేణికి టిబిజికేఎస్ చీఫ్ జనరల్ సెక్రెటరి కాపు కృష్ణ వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, మాజీ మున్సిపల్ చైర్మన్లు, కౌన్సిలర్లు, సత్తుపల్లి, చంద్రుగొండ, మణుగూరు, ఏరియాల టిబిజికేఎస్, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఏజెన్సీలో దళితులకు దక్కని ప్రభుత్వ ఫలాలు

**ప్రజాపక్షం/భద్రాచలం :** ఏజెన్సీలో దళితులకు ప్రభుత్వ ఫలాలు అందని ద్రాక్షలా మారాయని మాలమహానాడు జిల్లా కార్యదర్శి అల్లాడి పాల్ రాజ్ అన్నారు. స్థానిక ఎంపి కాలనీలో బుధవారం ముఖ్యకార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏజెన్సీలో తరాలుగా నివశిస్తున్న దళితులకు అన్యాయం జరుగుతోందని, పెద్దపెద్ద చదువులు చదివినప్పటికీ ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేకుండా పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. కొందరు స్వార్థ రాజకీయ నేతలు ఏజెన్సీ దళితులపై చవతి తల్లి ప్రేమను చూపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏజెన్సీలో నివశిస్తున్న దళితులకు జనాభా ప్రాతిపదికన అన్ని రంగాల్లో రిజర్వేషన్లు అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ, కొండ, శ్యామ్, దశంబాబు, జయరాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపక్షం క్యాలెండర్ ఆవిష్కరణ



**ప్రజాపక్షం/కరకగూడెం:** ప్రజాపక్షం ముద్రించిన 2026 సంవత్సర క్యాలెండర్‌ను ప్రజా పక్షం విలేకరి దుర్గం ప్రేమ్ కుమార్ చేతుల మీదుగా అధికారులు ఎంపిడిఓ కుమార్, ఎంపీ ఓ మారతి తదితరులు బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు రాష్ట్ర ప్రభుత్వాలతో పాటు అధికారులకు సమాచారం అందించడంలో ముందుండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా పక్షం విలేకరి దుర్గం ప్రేమ్ కుమార్, ఎన్ఎస్ఎఫ్ నేతకాని స్టూడెంట్ మండల అధ్యక్షులు జాడి దినేష్, కార్యదర్శులు జిమ్మిడి విజయ్, రామకృష్ణ, వీరన్న, రవి, శ్రీనాథ్, సురేష్, రాము, నాగేశ్వరరావు, రామకృష్ణ, అధికారులు, ఫీల్డ్ అసిస్టెంట్ రామటంకి మోహన్ రావు పాల్గొన్నారు.

## కుంజా శ్రీను కుటుంబానికి పరామర్శ



**ప్రజాపక్షం/అశ్వాపురం:** మండల పరిధిలోని గొల్లగూడెం గ్రామ పంచాయితీ ఎస్‌పి బంజార గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కుంజా శ్రీను కుమార్తై కుంజా రమ్య(4)అనారోగ్య కారణంగా మరణించారు. ఈవిషయం తెలుసుకొని గొల్లగూడెం సర్పంచ్, ఉపసర్పంచ్ కొండ్రు సోమయ్య, బొల్లినేని గణేష్‌లు వారి స్వగృహానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఆర్థిక సహాయం అందజేశారు. ఈకార్యక్రమంలో కుంజా కాంతయ్య, పోతురాజు ముత్తయ్య, రాసాల రమేష్, దుబాకుల కృష్ణ, కొండ్రు సంధ్య, గోకినపల్లి సురేష్, గజ్జి లోహిత్, జక్కుల మనోజ్, తదితరులు పాల్గొన్నారు.

## బ్రిలియంట్‌లో ఉచిత అక్షరాభ్యాస వేడుకలు



**ప్రజాపక్షం/బూర్గంపాడు:** స్థానిక సారపాక బ్రిలియంట్ విద్యాసంస్థలనందు శ్రీ సరస్వతి మాత పుట్టిన రోజు సందర్భంగా అంగరంగ వైభవంగా బూర్గంపాడు మం డల పరిసర ప్రాంతంలో మూడు సంవత్సరాలు ఆపై పడిన చిన్నారులకు ప్రతి సంవ త్సరం వలె ఈ సంవత్సరం కూడా వేద పండితులు ఆధ్వర్యంలో ఉచిత సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమము నిర్వహిస్తున్న ట్టు బ్రిలియంట్ విద్యాసంస్థల ఛైర్మన్ గురు బ్రహ్మ అవార్డు గ్రహీత డాక్టర్ బిఎన్ఆర్ ఒక ప్రకటనలో తెలియజేశారు. అక్షరాభ్యాస ముహూర్తము ఈనెల 23 శుక్రవారం ఉదయం 8గంటలకు బ్రిలియంట్ స్కూల్ ఆవరణలో నిర్వహించడం జరుగుతుందని, మీ చిన్నారులకు అక్షరాభ్యాసం చేసుకోవాలనుకునే తల్లిదండ్రులు చిన్నారుల పేర్లు ముందుగా బ్రిలియంట్ స్కూల్ నందు నమోదు చేసుకోవాలన్నారు. పూర్తి వివరాలకై సెల్ 9866283566, 7675040619ను సంప్రదించాలని తెలిపారు.

## తులసిరామ్‌కు నివాళి



**ప్రజాపక్షం/కారేపల్లి:** బోటితండ గ్రామ పంచాయితీలో నూతనంగా ఏకగ్రీవంగా కాబడిన సర్పంచ్ భూక్యా తులసిరామ్ అనారోగ్యం కారణంగా హఠాత్ మరణం పొందారు. ఈవిషయం తెలిసిన వైరా ఎంఎల్‌ఏ మాలోత్ రాందాస్ నాయక్ వారి స్వగృహం నందు తులసిరామ్ పార్థివదేహాన్ని సందర్శించి, పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఆయనతో పాటు నివాళులర్పించిన వారిలో మాజీ ఎంపీపీ, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ నాయకురాలు పగడాల మంజుల, వివిధ గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు, తదితరులు ఉన్నారు.

## ఆపరేషన్ స్మైల్ విజయవంతం చేయాలి




**ప్రజాపక్షం/ కొత్తగూడెం :** బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించేందుకు ఆపరేషన్ స్మైల్ కార్యక్రమాన్ని సమిష్టిగా విజయ వంతం చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. బుధవారం ఐడిఓసిలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ వివిధ వ్యాపార సముదాయాల్లో పనిచేస్తున్న బాలికార్మికులను గుర్తించి షాపుల యజమానులపై కేసులు పెట్టాలన్నారు. బడి ఈడు పిల్లలను బడుల్లో చేర్పించే కార్యక్రమం అంతా సమన్వయంతో విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో అధికారులు స్వర్ణలత లెనిన, సంజీవరావు, షర్ఫుద్దీన్, సిడబ్ల్యూసి మెంబర్లు సాదిక్ పాషా, సుమిత్రదేవి, అంబేద్కర్, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## బచ్చల లక్ష్మయ్య మరణం బాధాకరం



**ప్రజాపక్షం/జూలూరుపాడు:** జూలూరుపాడు మండలపరిధిలోని నల్లబండ బోడు గ్రామానికి చెందిన గ్రామీణ నిరుపేదల సంఘం జిల్లా నాయకుడు బచ్చల లక్ష్మయ్య మృతి బాధాకరమని సీపీఐ మండల కార్యదర్శి గుండెపిన్ని వెంకటేశ్వర్లు అన్నారు. ఈ ప్రాంతంలో గిరిజను ఎదుర్కొంటున్న సమస్యల పట్ల తన వంతు సహాయ సహకారాలు అందించారని ఆదివాసి నిరుపేదల కొరకు ఎల్లప్పుడూ అలుపెరుగని పేదల పక్షాన పోరాటం చేశారని వారి మరణం ఈ ప్రాంత ఉద్యమాలకు తీరని లోటని వారి కుటుంబ సభ్యులకు సిపిఐ ఎల్లప్పుడు అండగా ఉంటుందని, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపారు. వారి వెంట ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్కే చాంద్ పాషా, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలిపాక వెంకటేశ్వర్లు తదితరులు నివాళులర్పించారు.